వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 10 నవంబర్ 2022

నగర వనానికి టూరిజం స్థలం పరిశీలన - ఆర్డీవో

రామాపురం.నవంబర్ 09 ప్రభాతవార్త

మండలంలోని బండపల్లె పంచాయతీ లో టోల్గేట్ సమీపంలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని నగర వనానికి, టూరిజం స్థల సేకరణ కోసం సర్వే నంబర్ 324- 108.63 విస్తీర్ణం గల భూమిని బుదవారం అన్నమయ్య జిల్లా ఆర్డీవో రంగస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలంలో నగర వనానికి టూరిజం ఏర్పాటు కోసం జిల్లా అధికారులు నుంచి ఆదేశాలు రావడంతో ఇక్కడ స్థలాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ స్థలం టోల్‌గేట్ పక్కనే ఉండడం జాతీయ రహదారికి దగ్గరలోనూ రాయచోటి పట్టణానికి దగ్గరలోనూ ఉన్న స్థలాన్ని పరిశీలించామన్నారు. ఈ స్థలం టూరిజం ఏర్పాటు కోసం అదునుగా ఉంటుందని అలాగే ఇక్కడ నగర వనం కూడా ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యానందం, ఆర్ఐ రవికుమార్, విఆర్వో, సర్వేలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ భూ సేకరణ వేగవంతానికి చర్యలు : జెసి తమీమ్ అన్సారియా

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త:

మదనపల్లె-తిరుపతి ఎన్‌హెచ్-71 భూ సేకరణ వేగవంతానికి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెసి తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఎన్‌హెచ్-71 నిర్మాణంలో భాగంగా సేకరించనున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఎన్‌హెచ్ భూ సేకరణ చెల్లింపు విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. మొదటి విడత పూర్తి అయ్యాక రెండవ సారి కూడా పరిశీలిస్తామన్నారు. మదనపల్లె నుంచి పీలేరు వరకు అన్ని గ్రామాల్లో భూసేకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. తట్టివారిపల్లె జంక్షన్‌నుంచి ఆరోగ్యవరం,కొత్తవారిపల్లె, కాశీరావుపేట ప్రాంతాల్లో ఎంత విస్తీర్ణంలో రోడ్డు నిర్మాణం అలైన్‌మెంటు విషయాలపై ఎన్‌హెచ్ ఏఈ వెంకటరమణను అడిగి తెలుసుకొన్నారు. రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు అందరితో చర్చించి వారి అభిప్రాయాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. అనంతరం కొత్తవారిపల్లె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయ ఉద్యోగులకు విధులకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేకవారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులకు ఉన్నత చదువులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 9ప్రభాతవార్త:

గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, విద్యాశాఖ అధికారులు బి.కోడూరు మండలంలోని మేకవారిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఇందులో ప్రధానంగా ఈ పాఠశాలలోని మనబడి నాడు-నేడు ద్వారా కల్పించిన మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులకు చదివే విధానంను, వారు నేర్చుకున్నటువంటి పాఠ్యాంశాలను పరిశీలించిప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొన్ని ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాలను, అదే విధంగా జగనన్న గోరుముద్దద్వారా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు అందించే యూనిఫామ్, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్, బెల్టు, డిక్షనరీ సది ్వనియోగం చేసూని ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆంగ్లంపైన ప్రత్యేకంగా నైపుణ్యం పొంది రానున్న కాలంలో దేశ విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు రావాలంటే తెలుగుతో పాటు ఆంగ్లం కూడా ముఖ్యమని ఆంగ్లంపైన పట్టు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పలి దేవరాజు, మండల విద్యాశాఖ అధికారి మురళీ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటసుబ్బయ్య, ఓఎస్డీ రఘునాథ్, అసిస్టెంట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ లక్ష్మీ నర్సా రెడ్డి, ఎంపిటిసి సభ్యులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద దళిత కుటుంబాలకు ఆత్మస్థైర్యాన్ని నింపడమే బిజెపి లక్ష్యం

మానవత్వాన్ని చాటిన కేంద్ర మంత్రి నారాయణస్వామి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త

ఎస్.ఉప్పరపల్లె హరిజనవాడలో సహపంక్తి భోజన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నారాయణస్వామి, సాయి లోకేష్‌లు

దేశ చరిత్రలో నిరుపేద దళితులకు ఆత్మస్థైర్యాన్ని నింపడమే భారతీయ జనతాపార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడి లక్ష్యమని కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ మాత్యులు నారాయణస్వామి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని ఎస్.ఉప్పరపల్లె నందు బిజెపి ఫీడ్‌బ్యాక్ లీడర్ సాయిలోకేష్ ఆధ్వర్యంలో దళితులకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దళితులతో, మహిళలతో కేంద్ర మంత్రి ముచ్చటిస్తూ వారితో కలిసి సహపంక్తి భోజనం చేయడం దళితుల నోముల్లో చిరునవ్వులు ఆనంద కేరింతలు వెల్లివిరిశాయి. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి నారాయణస్వామి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి దళితులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పలురకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కేంద్ర మంత్రి నారాయణస్వామి అన్నారు. ముఖ్యంగా ప్రతి దళిత కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని ప్రతిఒక్క దళిత మహిళలను, యువకులను అడిగారు. తమ గ్రామంలో పుట్టెడు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కేంద్రమంత్రికి దళితులు ఏకరవు పెట్టారు. స్పందించిన కేంద్ర మంత్రి మీ సమస్యలన్నిటికి త్వరలోనే పరిష్కారానికి శ్రీకారం చుడతామని, ప్రతి కుటుంబం భారతీయ జనతాపార్టీని ఆదరించాలని ఆయన అన్నారు. సమస్యల రూపకల్పనకు బిజెపి పార్టీ నడుం బిగించిందని, పూర్తి స్థాయిలో వారి సమస్యలను త్వరలోనే పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి నారాయణస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి లోకేష్, రాయలసీమ ఇన్‌ఛార్జి పనతల సురేష్, నాగోతు రమేష్‌నాయుడు, గడ్డం చెంగల్‌రాజు, జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు వాకచర్ల సుబ్బారావు, తోట శ్రీనివాసులు, సుబ్బారావు, మణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశిల్దారు కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతులు 20 మందికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పథకం ద్వారా అందరికి 5 లక్షల చొప్పున చెక్కులను కేంద్ర మంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజా రెడ్డి, రెవెన్యూ అధికారులు డిటి అమరేశ్వరి, ఆర్ఐ హేమంత్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనబడి, నాడు నేడు పనులతో పాఠశాలలు మెరుగుపడాలి

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 09 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో మన బడి నాడు నేడు కింద జరుగుతున్న పనులతో పాఠశాలలు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టర్, తహశీల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బడి, నాడు నేడు కింద 1710 ప్రాజెక్ట్‌లు చేపట్టామన్నారు. పాఠశాలల పనితీరుల నివేదిక ప్రకారం అన్నమయ్య జిల్లా ర్యాంక్ 6వ స్థానంలో ఉందని వచ్చే సమీక్షా సమావేశానికి ర్యాంక్ మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. 65 శాతం కంటే తక్కువగా ఉన్న మొదటి 5 మండలాల ఎంఈవోలను ఎందుకు తక్ 2వ నిధులు ఖర్చు చేశారని కలెక్టర్ ప్రశ్నించారు. అన్ని మండలాలు ఖర్చులు 80 శాతానికి పెంచాలని ఆదేశించారు. 45 పాఠశాలల్లో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే చేశారని ఇంత అద్వానంగా ఖర్చు చేయడంపై ఆయన సీరియస్ అయ్యారు.

-ఇళ్ల నిర్మాణాలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

జగనన్న గృహాల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో జియో ట్యాగింగ్ బాగా జరుగుతోందని 440 ఇళ్లకు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. వచ్చే వారంలోగా జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కోడూరు తదితర మండలాలలో ఎప్‌టీవోలు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలు కలెక్టర్ అడిగారు. ఏమయినా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని ఏఈలను, డీఈలను అడిగి తెలుసుకున్నారు. చాలా చోట్ల పురోగతి సరిగా లేని కారణాలను ఎంపిడివోలను ఇతర అధికారులను అడిగారు. ఈ సమావేశానికి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ, డీఈవో, ఎంఈవోలు, ఫీల్డ్ ఇంజనీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి పనులు భేష్ : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు, నవంబరు 9 ప్రభాతవార్త

మల్టీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని పరిశీలిస్తున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే, అధికారులు

రైల్వేకోడూరు పట్టణంలోని మల్టీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణ పనులు అద్భుతంగా ఉన్నాయని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యుల సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ముక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న మల్టీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి పనులు అత్యంత అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా నిర్మాణంలో ఎటువంటి రాజీలేకుండా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నిర్మాణం అత్యంత అద్భుతంగా ఉందని అన్నారు. ముక్కా రూపానందరెడ్డి ఈ ఆసుపత్రిని అత్యంతవైభవంగా నిర్మిస్తున్నారని ఈ నిర్మాణాలు పూర్తయితే కడప, తిరుపతి వెళ్లాల్సిన పరిస్థితి ఉండదని అన్నారు. జనవరిలోగా ఈ నిర్మాణాలను పూర్తి చేసి పేద రోగులకు సేవలు చేసేవిధంగా నిర్మాణ వ్యవస్థాపకులు భారీగా కష్టపడుతున్నారని ఆయన అన్నారు. ఈ నిర్మాణం పూర్తయిన వెంటనే రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యులతో పాటు ఇంజనీరింగ్ కన్సల్టెంట్, వైసిపి పాలకవర్గ నాయకులు, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, బుడిగి శివయ్య, రమేష్, వైఎస్ అన్వర్‌బాషా, వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య, జైఆంధ్రకుమార్, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, సర ్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపితో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధి చేస్తాం

-జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి

రాయచోటి, నవంబర్ 09 ప్రభాతవార్త :

హార్సిలీహిల్స్ నందు గల స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేస్తామని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి తెలిపారు. బుదవారం ఉదయం ఆయన కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 1959 మే 23న అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన్ సాచార్ హార్సిలీహిల్స్ నందు ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించగా 1962 జూన్ 24న దీనిని ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి 8 జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోనే రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొందడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతటి ప్రాముఖ్యత గల ఈశిక్షణా కేంద్రానికి చెందిన స్థలం ఆక్రమణకు గురి కాకుండా తీసుకోవల్సిన చర్యలు గురించి చర్చించారు. శిక్షణా కేంద్రం నందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణానికి సుందరీకరణకు అవసరమయిన నిధులు మంజూరుకు జిల్లా కలెక్టర్‌కు, ఇతర ఉన్నతాధికాయలకు నివేదిస్తామన్నారు. మౌళిక సదుపాయాలు సమకూర్చుకున్న తర్వాత త్వరలో విద్యార్థులకు ఇక్కడ శిక్షణను తిరిగి ప్రారంభిస్తామన్నారు.

-ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గౌడ్స్ యూనిట్ తప్పనిసరి :

ప్రభుత్వం ప్రవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబందిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డీఈవో ఆదేశించారు. కాలెండర్ ప్రకారం వారంలో ఒక రోజు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒక పిరియడ్ కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి యూనిట్‌లో 24 నుంచి 32 మంది విద్యార్థులు ఉంటారన్నారు. ఉన్న ఉపాధ్యాయులలోనే ఒకరిని స్కౌట్స్ మాస్టర్‌గా మరొకరిని గైడ్స్ కేప్టెన్‌గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించుకోవచ్చని డీఈవో చెప్పారు. వీరికి వారంపాటు బేసిక్స్ శిక్షణను ఇస్తామన్నారు. వారికి గౌరవవేతనం చెల్లించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ సర్టిఫికేట్ ఉన్న విద్యార్థులకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ వర్తిసు ్తందన్నారు. అనంతరం రాయచోటి ఉప విద్యాశాఖాధికారిని వరలక్ష్మీని స్కౌట్ అధికారులు కలిశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కడప, అన్నమయ్య జిల్లాల కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, సీనియర్ గైడ్ కేప్టెన్ శకుంతల, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె, నవంబరు 09, ప్రభాతవార్త :

వేంపల్లె మండల కేంద్రాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమమైన విద్యాకేంద్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో డిజిటల్ ల్యాబ్ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగిన తక్షణమే మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయడంతో పాటు దాని నిర్మాణానికి రూ.22కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీన్ని బట్టి చూస్తే ముఖ్యమంత్రి దృష్టిలో వేంపల్లెలో అంటే ఏ స్థానంలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. పాడా నిధులు రూ.15లక్షలు, ఎంపీ నిధులు రూ.20లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వేంపల్లె అభివృద్ధికి జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం డిజిటల్ ల్యాబ్‌ను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైఎస్ ఎంపీపీ బాబా షరీఫ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రవిశంకర్‌గౌడ్, కృష్ణతేజ, మొదలగు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కళాశాల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ బాలనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కడపలో రెండు చోట్ల గృహాల్లో దొంగతనం

- ఉపాధ్యాయుడి ఇంట్లో 50 తులాలు బంగారు, కేజీ వెండి చోరీ

- ఆర్టీసీ ఉద్యోగి ఇంట్లో 3 తులాలు - వేలిముద్రలు సేకరించిన పోలీసులు

కడప క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:

కడప నగరంలో ఒకే రోజు రెండు వేర్వేరు చోట్ల రెండు చోరీలు జరిగాయి. ఒకే రోజు ఈ దొంగతనం జరగడంతో కడప నగరంలోని ప్రజలు ఉలిక్కిపడ్డారు. చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలోని రెడ్డి కాలనీలో ఉపాధ్యాయుడి ఇంట్లో 50 తులాలు బంగారు నగలు, కేజీ వెండి దోచుకెల్లగా ఓం శాంతినగర్‌లో రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో 23 తులాలు బంగారు నగలు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న చిన్నచౌకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరఉకొని చోరీ సంఘటనలను పరిశీలించారు. పోలీసులు, బాధితుల వివరాల మేరకు కడప చిన్నచౌకు పరిధిలోని రెడ్డికాలనీలో భవానీ అపార్ట్‌మెంటులో శ్రీనివాసులు ఉంటున్నారు. ఈయన వెల్లటూరులోని జడ్పీ స్కూలులో అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం ప్రకాష్‌నగర్‌లోని తన బంధువుల ఇంటికి వచ్చి చూడగా అప్పటికే చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు. ఓం శాంతినగర్‌లో నివాసం ఉంటున్న జనార్ధన్ ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందాడు. సోమవారం సాయంత్రం రాయచోటికి వెళ్లి తాళాలు పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా ఇంట్లోని బంగారు, వెండి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ రెండు కేసుల్లో పోలీసులు క్లూస్ టీం ద్వారా వేలిముద్రలను సేకరించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సచివాలయ సిబ్బంది విధుల పట్ల జాగ్రత్తా...తేడా వస్తే ఇంటికే

అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త

అనంతరాజుపేట సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

గ్రామ సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకొని ఇంటికి పంపిస్తామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషా అన్నారు. బుధవారం మండలంలోని అనంతరాజుపేట-2, విపిఆర్ కండ్రిక గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా ఉండకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. అదేవిధంగా అనిమియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రక్తహీనతను జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలను కాపాడుకోవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసిందని అన్నారు. అనారోగ్య పీడితులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అన్నిరకాల వ్యాధుల పట్ల జాగ్రత్తలు తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, తహశిల్దారు రామ్మోహన్, ఎంపిడిఒ సిహెచ్ నాగార్జున, ఆయా పంచాయతీలకు చెందిన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికే సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష

కడప, నవంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద బడుగు బాలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అందుస్తున్నారని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. బుధవారం నగరంలోని 36వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్.కె. సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్ కె రఫీ ఆధ్వర్యంలో అగాడి వీధి సచివాలయం-1 పరిధిలోని సాయి పేట, ఆల్పానగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటన. "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 36 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్. కె. రఫీ, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి,ఈ ఈ వేణుగోపాల్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, రమణ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైవే రోడ్డు స్థలాలు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:

రాయచోటి, వేంపల్లె మార్గంలోని నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న లబ్ధిదారులకు రాయచోటి పురపాలక సంఘం, వేంపల్లె పట్టణంలో చెల్లించే విధంగా లక్కిరెడ్డిపల్లెలోని హైవే రోడ్డుపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇల్లకు పట్టణాలలో చెల్లించిన విధంగానే లక్కిరెడ్డిపల్లె వాసులకు కూడా నష్టపరిహారం అందించాలని బాధితులు బుధవారం స్థానిక తహసీల్దారు లక్ష్మిప్రసన్నకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి టౌన్‌లో గజముకు రూ.40వేలు, వేంపల్లె టౌన్‌లో రూ.30వేలు ప్రభుత్వం చెల్లించేందుకు పట్టణ ప్రజలకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని అదే విధంగా లక్కిరెడ్డిపల్లె పట్టణ ప్రజలకు కేవలం గజానికి రూ.4970 ఇస్తామనడం దారుణమని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. మాకు జీవనోపాధికి ఈ ఇంటి స్థలాలు, ఇళ్లకు, డాబాలకు సరైన రీతిలో డబ్బులు రాకపోతే మేము రోడ్డున పడాల్సి వస్తుందని కావునా మా జాగాలపైమేము పక్కా ఇళ్లు కట్టుకొని చిల్లర కొట్టులు జరుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పుడున్న రోడ్డుకు సెంటరు చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. దీంతో తహసీల్దారు స్పందించి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నరసింహులు, బాధితులు కొండయ్య, ఫకృద్దీన్, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

- 32 తులాలు బంగారు స్వాధీనం - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్

రోడ్లకు అడ్డంగా తోపుడు బండ్లు పెడితే కఠిన చర్యలు

బద్వేలు అర్బన్, నవంబర్ 09

ప్రభాతవార్త :

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని బద్వేలు అర్బన్ యస్తె శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక 4 రోడ్డు సెంటర్ లో వాహన తనిఖీ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నేపథ్యం లోనే వాహన తనిఖీ కార్యక్రమన్ని చేపట్టటం జరిగిందని ఆయన అన్నారు. వాహన దారులు తప్పనిసరిగా తమ యొక్క వాహనానికి కాగితాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని కాగితాలు సక్రమంగా లేకపోతే అపారద రుసుము చెల్లించవలసి ఉంటుందని అయన అన్నారు ప్రతిఒక్క వాహనదారుడు తమ యొక్క వాహనానికి నెంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలని వాహనదారులను కోరారు ఒక వేళ వాహనదారుల వాహనంకు నెంబర్ లేకుంటే కేసు నమోదు చేయటం జరుగుతుందని అయన అన్నారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనలు ఇచ్చి నడిపితే తనిఖీ సమయంలో పట్టుబడితే తల్లితండ్రులు పై కేసులు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :

రాష్ట్రంలో పేదరికమే అర్హతగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదకుటుంబలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోపవరం పంచాయతీ పరిధిలో యానాదికాలనిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి గడప కు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరు పై ఆరా తీశారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు రద్దు చేకూరని వారు తిరిగి వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచి వాలయానికి 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. గ్రామంలో కాలువలు, రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పొద్దు టూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఆసం దస్తగిరి రెడ్డి సర్పంచ్ గద్దె మోషె ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్రారెడ్డి మాజీ సర్పంచ్ దేవి శ్రీ ప్రసాద్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులపై పెట్టిన వైకాపా అధి కార పక్షం నాయకుల అక్రమ కేసుల వల్ల టిడిపి శ్రేణులు భయపడేది లేదని దీటుగా ఎదుర్కొని పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. అధికార పక్షం నాయకులు బనాయించిన అక్రమ కేసుల వల్ల జైలు పాలైన టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా క్షేమంగా బయటికి రావాలని సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరి దేవి అమ్మ వారికి 101 టెంకాయలు ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి ఇంటిపై వైసిపి నాయకులు దాడి చేయడమే కాకుండా తిరిగి ప్రవీణ్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని విమర్శించారు. టిడిపి మహిళా నేత భోగాల లక్ష్మీనారాయణమ్మ పొదుపు సంఘాల మహిళల డబ్బులు కాజేసిందని మహిళలు ఆరోపించిన నేపథ్యంలో జరిగిన సంఘ టనలలో తిరిగి ప్రవీణ్ రెడ్డి పై కేసులు బనాయించడం దారుణమన్నారు. అంతేకా కుండా ప్రవీణ్‌కు బెయిల్ రాకుండా వైకాపా నాయకులు అడ్డుపడడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి ఎమ్మనూరు ఆంజనేయులు ప్రొద్దుటూరు పార్లమెంటు కార్యదర్శి పల్లా సాయిరాం సోషల్ మీడియా ప్రొద్దుటూరు ఇంచార్జ్ శంషుద్దీన్, మసీద్, మాబు, శేషారెడ్డి, రవి, ఫారుక్, బొజ్జ వారి పల్లి ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రామచల్లు

ప్రొద్దుటూరు, నవంబర్ 9 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 1 కోటి 13 లక్షలతో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ గావించారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో 60 లక్షలతో రోడ్లు కాలువల నిర్మాణానికి సర్పంచ్ గద్దె మోషే ఉప స ర్పంచ్ బేరం రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆయన భూమి పూజ చేశారు ప్రొద్దుటూరు మున్సిపల్ పురపాలక సంఘం పరిధిలోని నాలుగవ వార్డు ఓఎంఆర్ కాలనీలోని రోడ్లు కాలువలు నిర్మా ణానికి 60 లక్షల నిధులతో భూమి పూజ చేశారు అం దులో భాగంగా 20 లక్షలు సచివాలయ నిధులు 40 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేస్తు న్నట్లు అధికారులు తెలిపారు అలాగే 34 వ వార్డు లోని వినాయక నగర్‌లో 13 లక్షలతో రోడ్ల విస్తరణ మరియు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియో జకవర్గంలో సచివాలయ నిధుల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు కావ లసిన మౌలిక వసతుల ఏర్పాటే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి సచివాలయా నికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన నిధులలో త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి పోసా వరలక్ష్మి భాస్కర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్నల భాస్కర్ రెడ్డి వల్లంకొండు లక్ష్మీనారాయణ పుల్లారెడ్డి గోపవరం పంచాయతీ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం

చాపాడు, నవంబర్ 9 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్య క్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా గర్భవతులకు భద్ర పల్లె గ్రామ సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి. వీరనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం అందించడంతోపాటు చీర. సారే. అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను సిబ్బంది శాలువా. పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గర్భవతులు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటించాలి

దువ్వూరు, నవంబరు 9,

ప్రభాతవార్త:

గర్భవతులు తమ ఆహార నియమాల అలవాట్ల నియమాలు పాటిస్తే ఎటువంటి సమస్యలు రావని దువ్వూరు వైద్యాధికారి డా.సమీరా, డా.సురేష్‌లు అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత గల వారికి ఆరోగ్య సూచనలు పాటించాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని, క్యాల్షియం మాత్రలు వాడాలన్నారు. పెద్దజొన్నవరం గ్రామంలో ఫ్యామిలీ కాంప్లెక్స్ కార్యక్రమాన్ని డా.సమీరా నిర్వహించి 70 మందికి మందులు పంపిణీ చేశారు. 14 రకాల వైద్య పరీక్షలు, 63 రకాలు మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీదర్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ హోండా షోరూంలో రూ.10లక్షలు మోసం

దువ్వూరు, నవంబరు 9, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంఆర్ హోండా షోరూంలో అక్కడ పనిచేస్తున్న శివరాం అనే వ్యక్తి సుమారు రూ.10లక్షల మేరా షోరూం యజమానులకు మోసం చేసినట్లు షేక్ షెక్సావలి అనే యజమానికి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. షోరూంలో పనిచేసే ఎం.శివరాం అనే వ్యక్తి 7 మోటారు సైకిళ్లు విక్రయించి వాటికి సంబంధించిన డబ్బులు కట్టలేదని, వినియోగదారుల నుంచి పూర్తిగా డబ్బులు తీసుకొని వాటికి సంబంధించిన వమోటారు సైకిళ్లను అందజేశారు. అయితే కంపెనీకి డబ్బులు కట్టకుండా మోటారు సైకిళ్లను ఎవరూ కొనుగోలు చేయలేదని స్టాక్ రిజిస్టర్‌లో తెలిపాడు. ఇంకా పలు పరికరాలకు చెందిన రూ.1.80లక్షలు, అలాగే రూ.1.20లక్షలు మోటారు సైకిల్లు త్వరలో తెప్పించి ఇస్తానని అడ్వాన్సులు తీసుకొని వాటికి సమాధానం చెప్పలేదని ఫిర్యాదు చేశారు. మొత్తం రూ.10లక్షలు మోసం చేసి కంపెనీకి నష్టం చేశాడని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

బేడా బుడగ జంగం వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి వినతి

కడప కార్పొరేషన్, నవంబరు 9,

ప్రభాతవార్త:

బుధవారం కడప ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు జంపు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు మోతే జమ్మయ్యలు కేంద్ర మంత్రి నారాయణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పస్తం అంజి, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ బేడ బుడగ జంగం కులాల వారికి ఎస్సీ కుల ద్రువీకరణ పత్రాలు రావడం లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి ఎస్సీ సర్టిఎ కెట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కె.లక్షుమయ్య, డి.కార్తీక్ స్వామి, ఎం.శ్రీను, డి.రాముడు, జంపు కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ తగ్గించడం అన్యాయం

కడప కార్పొరేషన్, నవంబరు 9,

ప్రభాతవార్త:

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో బంగారు ఆభరణాల అప్రైజర్లుగా జీవనం కొనసాగిస్తున్న మాకు ఇచ్చే కమీషన్‌లో కోత విధించడం అన్యాయమని జూవిల్ ప్రైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస ఆచారి, రవికుమార్, సంజీ వాచారి, మల్లికార్జునలు అన్నారు. బుధవారం కడప నగరంలోని ఏపీజీబీ మెయి న్ బ్రాంచ్ ఎదుట నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ మాకొచ్చే జీతాలలో కోత విధించడం భాధాకరమన్నారు. సుమారు 40 శాతం తగ్గుతుందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు బ్యాంకు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదన్నారు. ఏపీజీబీ బ్యాంకు ఛైర్మన్ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కడప, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, సత్యసాయి, ప్రకాశం, ఒంగోలు, నంద్యాల, అన్నమయ్య తదితర జిల్లా నుంచి ఏపీజీబీ అప్రైజర్లు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం కాంగ్రెస్ సిద్ధాంతం

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

కడప ఏడురోడ్లు, నవంబరు 9,

ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా కార్యాలయంలో బుధవారం యూ త్ కాంగ్రెస్ సంబంధించి ఎన్నికల ప్రక్రియ గురించి జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీని వాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి వివరించడానికి జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ వచ్చి, యూత్ కాంగ్రెస్‌కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ గురించి నియమాలిని వివరించారు. రాష్ట్రంలో జగన్ తన మేనిఫెస్టోలో యువతకు అనేక వాగ్దానాలు చేశారన్నారు. కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసు కోవడానికి యువశక్తి నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, నజీర్ అహ్మద్, సత్తార్, వెంకటరమణారెడ్డి, చార్లెస్, విజయ్‌కుమార్, ఆరీఫుల్లా, శ్రీనివాసులు, సుబ్బా రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నేతలు లక్ష్మయ్య, బాబు, శివ, ప్రసాద్‌గౌడ్, ఓబు లేసు, గంగాధర్, సాదిక్ అలీ, శ్యామలాదేవవి, ఎరుకలయ్య, ప్రసాద్, సాంబ శివుడు, మదురెడ్డి, అరుణ, మల్లిక బేగం, రసూల్ పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో ప్రొద్దుటూరు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రొద్దుటూరు అర్బన్,

నవంబర్ 9 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు ఏపి ఎన్జీఓ హోమ్ నందు ఈ నెల 4వ తేది జరిగిన ఎన్నికల్లో గెలిచిన ఏపి ఎన్జీఓ కార్యవర్గం బుధ వారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని,వెటనరీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకొని, సమస్య పరిష్కారం కొరకు పనిచేస్తామని తెలిపారు . ఈ సమావేశం లో సుమారు 200 మంది,అందులో సగం మహిళ ఉద్యోగులు పోల్గాని ఎన్నికైన సభ్యులను ఘనముగా సన్మానించారు.

మురికి గుంతగా మారిన గంగమ్మ జాతర రోడ్డు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 9,

ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామ పరిధిలోని గంగమ్మ జాతర మూడు రోడ్ల కూడలి మురికి కుంటగా మారిందని సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మురికి గుంటగా మారిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నిత్యం గంగమ్మ జాతరకు వేల సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తూ ఉంటారు. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆ రోడ్డుపై ఏర్పడిన మురికి కుంటను దాటాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే చుట్టుపక్కల ప్రజలకు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే రోడ్డు మార్గాన ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులందరూ విందు భోజనాలకు వెళ్తూ ఉంటారు కానీ ప్రజలు, భక్తులు ఎదుర్కొంటున్న సమస్య వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురికి కకుంటను తొలగించి శాశ్వత నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన లక్ష దీక్ష కార్యక్రమం

ఒంటిమిట్ట, నవంబర్9 ప్రభాతవార్త:

ఆదిజాంబవ ధర్మరక్షా సమితి ఆధ్వర్య ంలో నిర్వహించిన కుల దీక్ష కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ దీక్ష ఈనెల 8 తేదీనుంచి 9 వతేదీ వరకు నిర్వహించారు.స్థానిక కోదండరామాస్వామి ఆలయంఆవరణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆది జాంభవ వర్గానికి సంబందించిన వ్యక్తులను వారి వారి దేవాలయాలలో ఆనగా వారి గ్రామంలో కార్యక్రమాలు చేసుకోనేందుకు వారిని సమాయత్త పరచి దేవాలయాంలో పూజలు వారే చేసుకునే విధంగా వారికి తెలియజేశారు, ఈకార్యక్రమంలోఆది జాంభవ ధర్మ రక్షా సమితి రాష్ట్ర సంయెజక నూకల రవీంద్ర, గురుదత్తాత్రేయ ఫీఠం రాఘవేంద్రా, ఆర్ ఎస్ఎస్ కండ కార్య వాహక వేణుగోపాల్‌రాజు, పి. మురళి ,హిందూ బందువులు పాల్గొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో స్వస్థలం చేరిన మహిళలు

కడప ఏడురోడ్లు, నవంబరు

9, ప్రభాతవార్త:

ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా గణపవరానికి చెందిన కొండేటి సత్యవతి మరియు, అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన గొల్లా ఈశ్వరమ్మ ఇరువురు మహిళలు గత కొన్ని సంవత్సరాల నుంచి జీవనోపాధి కోసం కువైట్‌కు వచ్చి ఏజెంట్ చేతిలో మోసపోయి సరైన పని దొరకక నానా ఇబ్బందులు పడుతూ ఆకామా లేని కారణంగా స్వదేశానికి వెళ్లేందుకు ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ (కువైట్) నాయిని మహేశ్వరరెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి ఇద్దరికి సంబంధిత పేపర్ వర్కు పనులు పూర్తి చేయించి స్వదేశానికి క్షేమంగా పంపించారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు సత్యవతి, ఈశ్వరమ్మ మాట్లాడుతూ తమకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వర్‌రెడ్డి ముఖ్యంగా ప్రభుత్వం తరుపున ఏపీ నాన్ రెసిడెంట్ సొసైటీ ద్వారా ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులకు, వైఎస్ఆర్‌సీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఏపీఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో దినేష్‌కుమార్, డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్‌లకు హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

1126 మంది పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు

దువ్వూరు, నవంబరు 9, ప్రభాతవార్త:

శాసన మండలి నియోజకవర్గ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి దువ్వూరు మండలంలో 1126 మంది ఓటర్లు ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు తహసీల్దారు రమాకుమారి తెలిపారు. స్తానిక తహసీల్దారు కార్యాలయంలో వీటికి సంబంధించిన దరఖాస్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పట్టభద్రులుగా 1039 మంది ఆన్‌లైన్‌లో, 20 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని మొత్తం 1059 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే ఉపాధ్యాయులుగా 62 మంది ఆన్‌లైన్‌లోనూ, 5 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీటిని వీఆర్వోలు పరిశీలించి సక్రమంగా ఉన్నాయా లేదా అని నివేదిక అందజేస్తారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వీటిని అనంతపురం కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

కార్తీక వనభోజనాల కోసం స్థల పరిశీలన చేసిన యనమల సుధాకర్

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్

9ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పెద్ద చెరువు కట్టపై ఉన్న భైరవ స్వామి గుడిప్రాంతంలో కార్తీక వన భోజనాల కోసం సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. గుడి ప్రాంతంలో ప్రజలందరూ సులభంగా వచ్చి పవిత్రమైన భైరవస్వామిని దర్శించుకుని కార్తీక వనభోజనాల్లో పాల్గొనడం కోసం సర్పంచ్ సుధాకర్‌నాయుడు తన సొంత నిధులతో అక్కడికి వెళ్లడానికి దారి, వాహనాల పార్కింగ్ కోసం జెసిబిలతో స్థలాన్ని శుభ్రం చేయాలని తలపెట్టారు. పోరుమామిళ్ళ, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లోని బలిజ సంఘం తరపున చందాలు పోగేసి కార్తీక వన వాస భోజనాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 20వ తేదీన వన భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్తీక మాస వనభోజనాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని భైరవస్వామి ఆశీస్సులు పొందాలని బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు మాజీ సభ్యుడు సీతా వెంకటసుబ్బయ్య, ధనిశెట్టి ఓబయ్య, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్‌కు సన్మానం

బద్వేలు అర్బన్, నవంబర్ 09 ప్రభాతవార్త :

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ కు బుధవారం సాయంత్రం రాచపూడి నాగభూషణం కల్యాణ మండపంలో మునగ పద్మనాభయ్య పబ్బతి సత్యనారాయణ యాదాళ్ళ కృష్ణమూర్తి హజరత్ ఆర్యవైశ్య వర్తక సంఘం వైస్ ప్రెసిడెంట్ మునగా చలమయ్యల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మునగ చలమయ్య యాదాల్ల కృష్ణమూర్తి పబ్బతి సత్యనారాయణలు మాట్లాడుతూ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న పబ్బతి చంద్రశేఖర్ రైతుల అభివృద్ధికి పాటుపడాలని భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని పలువురు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలొ యాదాళ్ళ క్రిష్ణమ్మూర్తి డాక్టర్ రాచపూడి దిలీప్ గుప్తా పెంచలయ్య స్వామి పబ్బతి హజరత్ జొన్నలగడ్డ శ్రీధర్ సురేష్ బాబు పత్తి రాఘవేంద్రరావు పత్తి మురళి పత్తి రామకృష్ణ గొల్లమందల వేణుగోపాల్ దర్శి సుబ్బరాజా బ్రహ్మదేవుని యర్రం రెడ్డి కొలిశెట్టి రమేష్ పబ్బతి సత్యనారాయణ బైసాని కార్తీక్ శ్రీ సాయి వెంకటేశ్వర పార్టనర్స్ పత్తి రాజా గారి కృష్ణమూర్తి పబ్బతి సత్యనారాయణ చిందుకూరి సుధాకర్ మెంటా ప్రసాద్ కొప్పరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా న్యాయసేవల దినోత్సవం..

కడప లీగల్, నవంబరు 9,

ప్రభాతవార్త:

న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా బుధవారం కడప, చెన్నూరులోని మండల పరిషత్ లో న్యాయ సేవల దినోత్సవం ప్రాముఖ్యతను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత వివరించారు. పేద పౌరుల కేటగిరి కిందకు వచ్చే ప్రతి ఒక్కరూ (మరియు న్యాయ సేవలకు చెల్లించలేని వారు) చట్టపరంగా ఉచిత న్యాయ సేవలకు అర్హులని ప్రభుత్వం చట్టపరమైన సందేశాన్ని పంపుతోంది. సుప్రీం కోర్టు 1995లో న్యాయ సేవల దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దీన్ని ప్రతి సంవత్సరం నవంబరు వ9 తేదీన జరుపుకుంటారన్నారు. పిల్లలు, మహిళలు, వికలాంగులు, సెడ్యూల్ తెగలు, షెడ్యూలు కులాలు, మానవ అక్రమ రవాణా బాధితులు అలాగే ప్రకృతి వైపరీత్యాల బాధితులైన బలహీన వర్గాలకు దేశ వ్యాప్తంగా ఎటువంటి రుసుము లేకుండా న్యాయ సేవలను అందించడం న్యాయ సేవల దినోత్సవం జరుపుకోవడం ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజలు ఎవరైనా వారి సమస్యలను అర్జీ రూపంలో సమర్పిస్తే వెంటనే సంబంధిత అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎంపీడీవో జాన్ వెస్లీ, ఈవోపీఆర్డీ సురేష్‌బాబు, ఏపీఎం గంగాధర్, ఎ

పీటీఎంలో వేరుశనగ విత్తనకాయల బస్తాలు పంపిణీ

పెద్దతిప్పసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మండల కేంద్రమైన పీటీఎం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద బోర్ల వద్ద వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు రాయితీ వేరుశనగ విత్తనకాయలను ప్రభుత్వం మంజూరు చేసిన వేరుశనగ విత్తనకాయలను ఎంపీపీ మహమ్మద్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఎంపీపీ మహమ్మద్ మాట్లాడుతూ బోర్ల వద్ద వ్యవసాయం చేసుకోవడానికి సౌకర్యంగా పీటీఎం మండలానికి 108 క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, 30 కిలోల బస్తా రూ.1545 అని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ శివన్న, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, ఏవో ప్రేమలత, స్థానిక సర్పంచ్ తమక శంకర్, ఆర్‌బీకే చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ కార్యం చంద్ర, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సాదిక్‌బాష, స్కూల్‌కమిటీ చైర్మన్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం దివ్యాంగుల చట్టాన్ని రూపొందించాలి

– బీజేపీ కేంద్ర నాయకులకు జేఏసీ జిల్లా అధ్యక్షుడి వినతి

పెద్దతిప్పసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :

భారత ప్రభుత్వం 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు పరిచే విధంగా స్పందించాలని జేఏసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దొరిగుండ్ల సురేంద్ర బుధవారం రైల్వే గూడురులో బీజేపీ కేంద్రమంత్రి ఎ.నారాయణ స్వామి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి స్థాయి లోకేష్‌తో కలసి వికలాంగుల చట్టం, వాటిని పరిష్కరించే విషయమై చర్చించారు. అనంతరం జిల్లా జేఏసీ అధ్యక్షుడు సురేంద్ర కేంద్రమంత్రులతో మాట్లాడుతూ దివ్యాంగుల చట్టం పట్ల దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పూర్తిగా ఆమోదించలేదని వివరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజకీయాల లబ్ధి కోసం దివ్యాంగులకు జరుగుతున్న ద్రోహాన్ని, అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు. దివ్యాంగులకు నిత్యవసరముగా కావాల్సిన మౌళిక సదుపాయాలు, పరికరాలు, ద్విచక్రవాహనాలు, వాటితో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని, తమ జీవన ఉపాధి కోసం సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, కేంద్రప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రమంత్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు సురేంద్రతో పాటు సుబ్రహ్మణ్యం, మంజునాథ్, శ్రీనివాసులు, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌నేషనల్ పోటీల్లో మదనపల్లె విద్యార్థి ప్రతిభ

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త:

ఢిల్లీలో జరిగిన ఇంటర్ నేషనల్ కిక్ బాస్కింగ్ పోటీలలో మదనపల్లె విద్యార్థి ఆర్.జగదీశ్వర్ విశేష ప్రతిభ కనపరచి గోల్డ్‌మెడల్ సాధించాడు. బుధవారం శ్రీసాయిస్పోర్ట్స్ అకాడమి నిర్వాహకులు విజయకుమార్, విద్యార్థితండ్రి నాగరాజులు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆర్.జగదీష్ ఈనెల 2నుంచి 6వ తేది వరకు న్యూఢిల్లీలోజరిగిన నేషనల్ కిక్‌బాక్సింగ్‌లో పోటీల్లో పాల్గొన్నారన్నారు. మదనపల్లె నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనగా జగదీశ్వర్ గోల్డుమెడల్ సాధించారన్నారు. ఈసందర్భంగా ప్రతిభ కనపరచిన విద్యార్థిని కోచ్, ప్రధానోపాధ్యాయులు ప్రసంశించారు.

మహిళకు తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త:

ఇటుకు రాళ్ళు మీదపడి భవన కార్మికురాలికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో జరిగింది. నిమ్మనపల్లె రోడ్డులోని బసినికొండ వద్ద ఓ భవన నిర్మాణం పనులు చేస్తున్న రెడ్డమ్మ(60)పై భవనం పైనుంచి ఇటుకు రాళ్ళు మీదపడడంతో తీవ్రంగా గాయపడింది. దీంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలి : ఎంపిపి

రామసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :

గర్భిణీలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపిపి కుసుమకుమారి అన్నారు. బుధవారం స్థానిక పిహెచ్‌సిలో ప్రధామంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, డాక్టర్ లీల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ పరీక్ష బ్లడ్, పరీక్ష హెచ్ఐవి పరీక్షలుచేశారు. రెండవ, మూడవ త్రైమాసికం ఉన్న గర్భిణీ స్త్రీలకు వైద్యసేవలు చేయడం జరిగింది. వైద్యసిబ్బంది ఎంపిహెచ్ఓ వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ రెడ్డి, వైసిపి మండల నాయకులు ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ వ్రతం

కలికిరి, నవంబర్ 9 ప్రభాతవార్త :

మండలంలోని పత్తేగడ పంచాయితీ కొటాల గ్రామంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, సతీమణి గీతారాణి, వాసునూరి శంకర్, సతీమణి భార్గవి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో హాజరై సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్‌స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చట్టాల మీద అవగాహన అవసరం

వాల్మీకిపురం,నవంబర్ 9: ప్రభాతవార్త

చట్టాల మీద అవగాహన అవసరం అని వాల్మీకిపురం జూనియర్ సివిల్ జడ్జి,న్యాయ విజ్ఞాన సేవాధికారి సంస్థ చైర్మెన్ సి.హెచ్. వి.రామకృష్ణ అన్నారు.బుధవారం స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయ సేవాధికార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987సంవత్సరంలో న్యాయ సేవ చట్టం అమలు అయినట్లు తెలిపారు.ప్రజలకు ఉచితంగా న్యాయసేవలు అందించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.అన్ని వర్గాలకు చెందిన మహిళలకు 5లక్షల రూపాయలు లోపు ఆదాయం వున్న ఎస్‌సి,ఎస్‌టి,రవాణా బాధితులకు,దివ్యాంగులకు,వృధునదలకు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన బాధితులకు ఈ చట్టం ప్రకారం ఉచిత న్యాయ సేవలు వర్తిస్తాయి.అలాగే లోకాదలత్ ద్వారా వివిధ కేసులు పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి చట్టంపై అవగాహన అవసరం అని సూచించారు.ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ రెడ్డెప్ప, ఏజిపి అశోక్ కుమార్ రెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :

ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని 20 వ వార్డు త్యాగరాజవీధి సచివాలయం పరిదిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న ప్రజాసమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నవరత్న పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారమళ్లీ ధరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూర చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డులో వినితా, జగదీష్‌లు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు డిష్ రామక్రిష్ణారెడ్డి, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, రాజేష్, నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, రఫి, ఎస్‌ఎ.కరీముల్లా పాల్గొన్నారు.

బెస్తలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

సంఘ నాయుకులు డిమాండ్

మదనపల్లె, నవంబర్ 9 ప్రభాతవార్త :

బెస్తలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆ సంఘం నాయకులు వెంకటరమణ, క్రిష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకార సొసైటిలను బలోపేతం చేయడానికి,పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాల్సిన అధికారులు సొసైటీలతో కుమ్మకై అన్యాయం చేస్తున్నారన్నారు. బెస్తలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతామన్నారు. చేపలు పట్టడం ద్వారా జీవనం సాగించే బెస్తల జీవనావిధానం దారుణంగా ఉందన్నారు. సొసైటి ద్వారా చేపల విక్రయించడానికి స్టాల్స్ కేటాయించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా బెస్తల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రఘుబాబు, గిరిధర్, సుబ్రమణ్యం, ప్రకాష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యునికి అందుబాటులో న్యాయసేవలు

మదనపల్లెక్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త:

సామాన్యునికి అందుబాటులో న్యాయసేవలు ఉన్నాయని మదనపల్లె ఏడిజె, మండల న్యాయసేవ అధికార సంస్థ చైర్మెన్ భాస్కర్‌రావు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కోర్టు ఆవరణంలో లీగల్ సర్వీసెస్‌డేని పురష్కరించుకొని అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ఏడిజే మాట్లాడుతూ సామాన్యునికి సైతం న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. తారతమ్యాలకు అవకాశం లేకుండా ప్రతి ఒక్కరూ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు.

న్యాయసేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాకే జ్యోతి

పీలేరు, నవంబరు 9 ప్రభాతవార్తః

జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పీలేరు కోర్టు ప్రాంగణంలో మండల సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ న్యాయసేవా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి సాకేత్ జ్యోతి మాట్లాడుతూ 1995 నవంబరు 9న జాతీయ న్యాయ సేవాచట్టం అమలులోకి వచ్చింది అప్పటి నుంచి ప్రతి ఒక్కరు బాధ్యతగా జరుపుకోవాలని న్యాయ విలువలు ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే సమాజంలో మనమందరం బాగుంటామని చట్టం అనేది బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనేది న్యాయ సేవాదినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేమని అలాగే కోర్టులో ఎక్కువ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను ఈలోక్ అదాలత్‌లో త్వరితగతిన కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలియజేశారు. ఈనెల 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ పీలేరు కోర్టు ప్రాంగణంలో నిర్వహిస్తారని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, న్యాయవాధులు, కోర్టు సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వాటర్‌ప్లాంటు ఏర్పాటు అభినందనీయం

టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, నవంబర్ 9 ప్రభాతవార్త:

మండలంలోని కొటాల గ్రామంలో రాజంపేట పార్లమెంటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, ఆయన సోదరుడు శంకర్ తన తండ్రి దివంగత వాసునూరి రెడ్డినాగయ్య జ్ఞాపకార్థం లక్షలాదిరుపాయలు వెచ్చించి ఉచిత వాటర్‌ప్లాంటును ఏర్పాటుచేసి ప్రజలకు అందించడం అభినందనీయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం కిశోర్‌కుమార్‌రెడ్డి వాటర్‌ప్లాంటును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుండాలని ఆయనసూచించారు. టిడిపి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా టిడిపి అండగా ఉంటుందన్నారు. వాటర్‌ప్లాంటు ప్రారంభానికి విచ్చేసని ఈయనకు కొటాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లయ్య, మల్లయ్య, ఒంబాల రెడ్డెయ్య, మర్రికుంటపల్లె టిడిపి సీనియర్ నాయకులు చిన్నరెడ్డయ్య, పలువురు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం : ఎమ్మెల్యే చింతల

కలికిరి, నవంబర్ 9 ప్రభాతవార్త :



ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సిఎం జగన్ మోహన్‌రెడ్డి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం కలికిరి పంచాయితీలోని పలు గ్రామాల ఇంటింటికి వెళ్ళి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు తమకు సకాలంలో అందుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, మండల ఎంపిపి వేంపల్లి నూర్‌జహాన్, జడ్పిటిసి కాకర్లపద్మజ లోకవర్ధన్, వైసిపి జిల్లా ఎస్‌సి కార్యదర్శి వి.హరి, మండల వైసిపి మైనార్టీ అధ్యక్షులు నూర్‌మహమ్మద్, సీరియర్ నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఓ గంగయ్య, తహశీల్దార్ భాగ్యలత, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, వెలుగు ఏపిఎం దేవసేన, ఏఓ మమతారెడ్డి, ఎస్ఐ లోకేష్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలు పిఎంఎస్‌ఎంఏను సద్వినియోగం చేసుకోవాలి

కురబలకోట, నవంబర్ 9 ప్రభాతవార్త :

గ్రామీణ గర్భిణీలు, బాలింతలు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట పిహెచ్‌సి వైద్యాధికారి క్రిష్ణల్‌దాస్ అన్నారు. ప్రతి నెల 9,10వ తేదీల్లో గర్భిణీలు, బాలింతలకు అందుబాటులో ఉన్న పిహెచ్‌సికి విచ్చేసి రెండవ త్రైమాసికం, మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణీస్త్రీలకు హిమోగ్రోబ్లిన్, బ్లెడ్‌షుగర్, హెచ్‌ఐవి, హెచ్‌బిఎస్‌ఏజి, యూరియన్ ఆల్‌బిమిన్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎర్రచందనం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:

ఎర్రచందనం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పాలెం గొల్లపల్లె, చిన్న పోతనపల్లె, మామింరెడ్డిగారిపల్లె గ్రామంల్లో పర్యటించి గతంలో అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్‌కుమార్‌రెడ్డి, కానిస్టేబుల్ రాంప్రసాద్, సిబ్బంది రవికుమార్, టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

400 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

పీలేరు, నవంబరు 9 ప్రభాతవార్తః

తమకు అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు మండలం మేళ్లచెరువు గ్రామానికి చుట్టుపక్కల గల అటవి ప్రాంతంలో దాడులు నిర్వహించగా సుమారు 400లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదుచేసినట్లు ఎసీఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, పీలేరు ఎస్ఈ బీ సిబ్బంది మరియుఅడిషినల్‌ఎస్పీ గారి స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాలల్లోనే వైద్యసేవలు పొందాలి

పీలేరు, కలకడ, నవంబరు 9 ప్రభాతవార్తః

గర్భవతులు ప్రభుత్వ వైద్యశాలలోనే వైద్యం చేయించుకోవాలని ఎర్రకోట పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి జవహర్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ పాపిరెడ్డిగారిపల్లె పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భవతి ప్రభుత్వ వైద్యశాల నుంచి వైద్యం పొంది ప్రసావాలు కూడా అక్కడే పొందేలా చూడాలన్నారు. హైరిస్కు గర్భవతులు ఉన్నత స్థాయి ప్రభుత్వ వైద్యశాలలకు తరచూ వెళ్లి పరీక్షలు చేయించుకోవలన్నారు. గర్భవతులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాన్నారు. ఈకార్యకమ్రంలో ఎంపీహెచ్‌ఈఓ జయరామయ్య, సుబ్బరత్న, భారతి, జమీల్, ఇస్మాయిల్,షరీఫ్, ఆశవర్కర్లు, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి

మదనపల్లెక్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని బిటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం బిటికళాశాలలో డిగ్రీలో నూతన విద్యార్థులకు ప్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థికి కళాశాల స్వాగతం పలుకుతోందన్నారను. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో అందుబాటులో ఉన్న ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలలో పోటీ చేసి సమాజంలో అందరికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జేడి డాక్టర్ నాగలింగారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ వెంకటశివారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌టి జాబితాలో వాల్మీకి బోయలను చేర్చాలి

రామసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త :

ఎస్‌టి జాబితాలో వాల్మీకి బోయలను చేర్చాలని తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పొదల నరసింహులు, ఉపాధ్యక్షులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజులు సహకారంతో ఏకసభ్య కమిటీ సభ్యులు శ్యామ్యూల్స్ అనంద్‌కు అందిస్తామన్నారు. అన్నమయ్య జిల్లాలోని మండలాల అటివీ ప్రాంతం మైదాన ప్రాంతాలలో చేతి వృత్తులు లేని వాల్మీకి బోయల సాంఘీక సాసంస్కృతిక, విద్య, వైద్య ఆర్‌తక సామాజిక, రాజకీయ, వెనుకబాటు గుర్తించి పూర్తి అవగాహన కలిగిన విఆర్‌పిఎస్ ఎస్‌టిజాబితాలో చేర్చాలని తెలిపారు.

ప్రజలకు మంచి చేయలేని సమావేశాలెందుకు

టి.సుండుపల్లె.నవంబర్ 09 ప్రభాతవార్త

ప్రజలకు రైతులకు మంచి చెయ్యలేని సర్వసభ్య సమావేశాలు ఎందుకని వైస్ ఎంపిపి కదిరిచేని రెడ్డెమ్మ, చిన్నగొల్లపల్లె సర్పంచ్ రామజయచంద్రలు తెలిపారు. బుదవారం సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని రెడ్డివారిపల్లె లో మాజీ జెడ్పీటిసి యర్రపురెడ్డి జయమ్మ వారి స్వగృహం పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులగా కొనసాగుతున్నామని ఎంపిటిసీలు నాగేశ్వర, చంద్రకళ, అమరావతి, నల్లప్పగారి నాగవేణిలు పాత్రికేయులు ఎదుట వాపోయారు. వీరితో పాటు భాగంపల్లె సర్పంచ్ శ్రీలతమ్మ సైతం సమావేశానికి హాజరు కాలేదని తెలియపరిచారు. కేవలం ఎంపిటీసిలుగా నామమాత్రంగా ఉన్నామని కోట్లాదిరూపాయలు నిధులు వస్తే ఆ నిధులను సైతం తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించకుండానే కొంతమంది మింగేశారని అన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కంటే తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికే సుండుపల్లెలో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కరీం బాష, మోహన్‌రెడ్డి, నల్లప్పగారి బాబురెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి: ఎంపిపి

కురబలకోట, నవంబర్ 9 ప్రభాతవార్త :

మరింత విజ్ఞానం పెంపుకు దోహదపడే గ్రంథాలయాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కురబలకోట ఎంపిపి దస్తగిరిసాబ్ పిలుపునిచ్చారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల పోస్టర్లను ఎంపిడిఓ దిలీప్‌కుమార్, గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్‌లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈనెల 14నుంచి 20వరకు జరిగే వారోత్సవాలను ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా సుబ్రమణ్యం స్వామి కళ్యాణం

వాల్మీకిపురం,నవంబర్ 9 :ప్రభాతవార్త



వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి సమూహ దేవాలయంలో బుధవారం శ్రీవల్లీ సమేత సుబ్రమణ్యం స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా సాగింది.ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో పాటు అభిషేకం అర్చన, భక్తుల దర్శనార్థం విశేష అలంకరణతో స్వామివారిని భక్తులు దర్శించారు. షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవ ట్రస్టు ఆధ్వర్యంలో వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిగింది.అదే విధంగా ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది.కార్యక్రమంలో సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు,ట్రస్టుసభ్యులు,అశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్ విద్యార్థులకు అన్నదానం

తంబళ్లపల్లె, నవంబరు 9, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయిని అరుణకుమారి దంపతులు ఆమె తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. అరుణ కుమారి తల్లిదండ్రులు దివంగత రామస్వామి, లీలావతల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యూపీ పాఠశాలతోపాటు కొండ కింద మేకలవారిపల్లె పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హెడ్మాస్టర్ మొగలి ఈశ్వరయ్య, పాఠశాలల ఉపాధ్

ఎస్‌పీడీసీఎలకు ప్రభుత్వ బకాయిలే అధికం

–వాటి వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ

ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) సుబ్బరాజు

పీలేరు, నవంబరు 9 ప్రభాతవార్తః

ప్రభుత్వ రంగ సంస్థలే తమకు ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్నాయని ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) సుబ్బరాజుఅన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన స్థానిక ఈఈ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ సంస్థకు ఉమ్మడి రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో ప్రభుత్వ రంగసంస్థల నుంచి దాదాపు రూ.6వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉన్నాయన్నారు. ప్రయివేటు రంగ సంస్థల నుంచి సుమారు రూ.300కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. వీటి వసూళ్లకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని బకాయిలు కట్టకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సిందిగా తమ సిబ్బందికి ఆదేశించామన్నారు. తద్వారా కొన్ని సంస్థల నుంచి పాక్షికంగా బిల్లులు జమ అవుతున్నాయన్నారు. పెండింగ్ బాకాయిలు రికవరీ చేయకపోతే సంస్థ మనుగడకు ప్రమాదం పొంచి ఉందని ప్రతిరోజు దాదాపు రూ.15కోట్లు మేర తాము విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రులు, పంచాయతీ కార్యాలయాలు, హంద్రీనీవా , ఎత్తిపోతల ప్రాజెక్టులు వంటి వాటివి ఎక్కువ బకాయిలు ఉన్నాయన్నారు. పీలేరు ఈఈ కార్యాలయం పరిధిలో రూ.163 కోట్లు అప్పులు ఉన్నాయన్నారు,. మేజరు పంచాయతీ పీలేరు నుంచి రూ.16కోట్లు రవాల్సి ఉందన్నారు. తమ పరిధిలో 11లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయనిప్రతి నెల రూ.300కోట్లు మేర సబ్సిడీ ఇస్తున్నట్లుల తెలిపారు. ఈసబ్సిడీని ప్రభుత్వం తమకు తిరిగి చెల్లిస్తున్నారు. ఉమ్మడి రాయలసీమ, నెల్లూరు జిలాల్లలో రైతాంగానికి కొత్తగా 40వేలు నూతన ట్రాన్సు ఫార్మర్లు కావాలని విజ్ఞప్తులు రాగా ఇప్పటికే 15వేల ట్రాన్సుఫర్మర్లు పంపిఇణీ చేశారు. ఈనెలాఖరులోగా మిగిలినవి కూడా పంపిణీ చేస్తామన్నారు. అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణకు పెద్దపీఠ వేస్తామన్నారు. అటురైతులు, వినియోగదారులకు చిన్న చిన్న లోపాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు నిందలు మోయాల్సి వస్తుందన్నారు. అందుకు ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనే ఉదాహరణ అని వివరించారు.

రైతులకు న్యాయం చేయండి : భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 9, ప్రభాతవార్త:

రైతులు తమ భూముల్లో పంటలు పండించుకునేలా న్యాయం చేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి తెలిపారు. బుధవారం పెద్దముడియం మండలంలోని జె.కొట్టాలపల్లె, నేలంపాడు, గొట్లూరు గ్రామాలలో సందర్శించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పై గ్రామాల్లోని రైతుల భూములు చెరువులను తలపించేలా ఉన్నాయన్నారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో వర్షపు నీరు నిలబడి ఉండడంతో రైతులు పంటలు వేయలేని స్థితిలో ఉన్నారన్నారు. కనీసం నీటిని మళ్లించే చర్యలు తతీసుకోకపోవడం బాధాకరమన్నారు. గత 3 సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిలిచిన నీటిని పంపించే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఎకరాకు రూ.30వేలు చొప్పున ప్రతి రైతుకు పంట బీమా అయినా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంట పొలాల రైతులు శేషారెడ్డి, తలారి పాపయ్య, వెంకటేశ్వర్లు, పేతురు, పుల్లన్న, రాముడు, పరమేశ్వర్‌రెడ్డి, అంకాలరెడ్డి, బాల వెంకటరెడ్డి, ప్రకాశం, ప్రతాప్, కొండారెడ్డి, శివరాంరెడ్డి, తిప్పారెడ్డి, శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాపిరెడ్డి, బాలన్న, పెద్ద ఈశ్వర్‌రెడ్డి, అబ్బాస్, తెదేపా నాయకులు, కార్యకర్తలు నాగిరెడ్డి, వెంకట శివారెడ్డి, మస్తాన్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల దుకాణాలు తాత్కాలికంగా బయట ఏర్పాటు చేయాలి

పులివెందుల రూరల్, నవంబరు 09, ప్రభాతవార్త :

కూరగాయల మార్కెట్‌లో ఆధునికీకరణ పనులు జరుగుతున్న దృష్ట్యా దుకాణాలు తాత్కాలికంగా బయట ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ సూచించారు. బుధవారం వైస్‌ఛైర్మన్ హఫీజుల్లాతో కలిసి ఆయన మార్కెట్‌లో వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గుర్రప్పయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జాతీయ జట్టుకు ఎంపిక

సంబేపల్లె.నవంబర్ 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని సంబేపల్లెకు చెందిన మెడికల్ స్టోర్ అన్నారెడ్డి కుమారుడు శెట్టిపల్లె పవన్‌కుమార్ రెడ్డి వాలీబాల్ అండర్ 18 జాతీయ జట్టుకు ఎంపికటయినట్లు వాలీబాల్ జిల్లా కోచ్ శ్రీనివాసరాజు బుదవారం తెలిపారు. నవంబర్ 14 నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరిగే ఆల్ ఇండియా జట్టు పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ఆడనున్నట్లు తెలిపారు. బొబ్బిలిలో జరిగిన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచినందుకు జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇది వరకే జాతీయ స్థాయి సబ్ జూనియర్ జట్టుకు ఎంపికై పశ్చిమ బెంగాల్‌లో జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ఆడారు. జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు జిల్లా సెక్రటరీ ఖాదర్ వలీ, వైస్ ప్రెసిడెంట్ షామీర్ బాష, వాలీబాల్ కోచ్ గౌస్ బాషలు అభినందించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభకనబరిచి ఇండియా జట్టులో స్థానం కొరకు కృషి చేస్తానన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు వరం

పెనగలూరు, నవంబరు 9 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు పేదలకు వరమని ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని పొందలూరు పంచాయతిలో చక్రంపేట, బిసి కాలని తదితర గ్రామాల్లో గడప గడపలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వారి సమస్యలపై భరోసా ఇచ్చి సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తెలియజేసి అక్కడి కక్కడే పరిష్కరిస్తున్నారు. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్న ఉద్దేశ్యంతో గడప గడప సందర్శిస్తున్నామని ఎపి స్కిల్‌డెవలప్‌మెంట్ అజయ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, తహశిల్దారు శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, ఎంపిటిసి వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి భూమి పూజ

పెండ్లిమర్రి, నవంబరు 9, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం ఎర్రలపాడులో రూ.13.50లక్షలతో అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి భూమి పూజను కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి బుధవారం చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి స్థలాన్ని ఇచ్చిన దాతలు ఎర్రంరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎర్రంరెడ్డి వెంకటరాంరెడ్డిని ఆయన సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్ రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, శివశంకర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వేంపల్లె

వేంపల్లె, నవంబరు 09, ప్రభాతవార్త :

వచ్చే ఏడాదిలోపు వేంపల్లె పట్టణ రూపురేఖలు మార్చడం తథ్యమని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వేంపల్లెలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు పలు నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో భూగర్భ డ్రైనేజి పనులు, వాటర్‌గ్రిడ్, రోడ్ల విస్తరణ, జూనియర్, డిగ్రీ కళాశాలల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బాలికల, బాలుర పాఠశాలలను ప్రారంభించినట్లు తెలిపారు. పార్కు అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. వేంపల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.

300 స్కేల్ప్ వేయిన్ సెట్‌లు పంపిణీ

–అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్

రామాపురం. నవంబర్ 09 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె, దియ్యాలవాండ్లపల్లెలకు చెందిన రామలింగారెడ్డి ఆర్థిక సౌజన్యంతో రామాపురం ప్రభుత్వం ఆసుపత్రికి 300 స్కేల్ప్ వేయిన్ సెట్లను బుదవారం అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా జ్వరాలు విపరీతంగా ఉన్నాయని ఆసుపత్రికి వెళ్లి చూపించుకునే రోగులకు స్కేల్ప్ వేయిన్ కొరతను గుర్తించి రామలింగారెడ్డి రామాపురం ప్రభుత్వ ఆసుపత్రికి 300 స్కేల్ప్ వేయిన్ సెట్లను అందజేయడం జరిగిందని అలాగే రాబోవు రోజులలో మా లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ తరపున దాతలు సహకారంతో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ విజయకుమార్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో మా ఆసుపత్రికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారికి తెలిపారు. అనంతరం దాత రామలింగారెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే రామాపురంలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి 300 స్కేల్ప్ వేయిన్ సెట్‌లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోవు రోజులలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ శివారెడ్డి, లయన్ హరీష్ చంద్ర, నందని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్, ఆస్పుత్రి సూపర్‌వైజర్‌ల రాఘవేంద్రరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పవిత్రమైనది

రాయచోటి.నవంబర్ 09 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం బండపల్లె సమీపంలోని ప్రేమాలయంలో వృద్ధులకు అన్నదానం చేయడం పవిత్రమైనదని ఆర్‌టిసి పదవీ విరమణ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్దారెడ్డిగారి ధర్మారెడ్డి అన్నారు. బుదవారం 43వ మ్యారేజ్ డే సందర్భంగా ఆయన, ఆయన సతీమణి ఎస్.విజయమ్మలు కలిసి ప్రేమాలయంలో వృద్ధులనందరిని ప్రేమతో పలకరించి ఆప్యాయతతో మాట్లాడి వారి కుటుంబ క్షేమ సమాచారాలను కూడా ఆడిగి తెలుసుకున్నారు. వీరందరికి బోజనంతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తమ మ్యారేజ్ డే వృద్ధుల మధ్య చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు విశ్వనాధరెడ్డి, ఎం.మౌనిక, ప్రేమాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం అమలు చేయాలి

రామాపురం.నవంబర్ 09 ప్రభాతవార్త

పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం అమలు చేయాలని మండల విద్యాధికారి రామకృష్ణుడు అన్నారు. మండలంలోని సరస్వతి పల్లి దళిత వాడలో మండల ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను మద్యాహ్న జగనన్న గోరుముద్ద పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరు నాడు నేడు పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం

గాలివీడు.నవంబర్ 09 ప్రభాతవార్త

శ్రీవారి ఆలయం త్వరలో ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్నట్లు ఈవో కొండారెడ్డి పేర్కొన్నారు. బుదవారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరు బ్రాహ్మణవీధి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిటి సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో దాదాపుగా రెండు సంవత్సరాలు పాటు కృషి చేసి ఆలయ అబివృద్ధి పనులు ముగింపు దశకు చేర్చడంలో కమిటి సభ్యులు కృషి అభినందనీయమన్నారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని తెలియజేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు వీరారెడ్డి, హరికిష్ణ, రెడ్డిరిషికేష్, నాగరాజు, నాగేంద్ర ఆచారి, మహేష్, నరసింహులు, బబ్లూ, యోగానంద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపాకలో భూ అక్రమాల ఫిర్యాదులపై డ్రోన్ సర్వే

రాజంపేట అర్బన్, నవంబరు 9 ప్రభాతవార్త

రాజంపేట మండలం తాళ్లపాక రెవెన్యూ పొలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించారని వచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కోదండరా మిరెడ్డి విచారణకు ఆదేశించారు. సర్వేనంబరు 1181, 1182లో 20 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు కొందరు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డ్రోన్ సర్వే నిర్వ హించాలని డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసులును ఆదేశించారు. ఈ మేరకు డిఐ డ్రోన్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో చెరువు పొరంబోకు భూమి ఉన్నట్లు తెలిసింది. అలాగే చుక్కల భూమి కూడ ఉందని తెలిసింది. డిఐ వెంట మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, తాళ్లపాక సచివాలయ సిబ్బంది, డ్రోన్ సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డ్రోన్ సర్వే నివేదికలు ఆర్‌డిఒకు, తహశిల్దారుకు అందజేస్తామని సర్వే వర్గాలు తెలిపాయి.

వాలంటీర్‌కు క్లాస్ పీకిన డిప్యూటీ సీఎం

దువ్వూరు, నవంబరు 9, ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 36వ డివిజన్ కట్టకింద హరిజనవాడలో బుధవారం డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పర్యటించారు. ఈ సందర్భంగా డ్వాక్రా రుణాల ఆసరా పథకం గురించి మహిళా వాలంటీర్ వివరించలేకపోవడంతో డిప్యూటీ సీఎం ఏ విధంగా అడగాలో వివరించారు. పథకాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని క్లాస్ పీకారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ రఫీ, వైసీపీ నాయకులు ఆధిత్య, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నా భార్య ఎక్కడ? ఓ భర్త ఆవేదన

– పసి పిల్లల ఆవేదన

కమలాపురం, నవంబరు 9, ప్రభాతవార్త:

కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామానికి చెందిన సుబ్బరాయు డు కుటుంబం ఆవేదన. పెద్దచెప్పలి ఏజెంటు ఈశ్వరయ్య ప్రొద్దుటూరుకు చెందిన సాదక్, మౌలాలి అనే వారిపై చర్యలు తీసుకోవాలి. నా భార్య ఆచూ కీ తెలపండి అంటూ మీడియా ముందు తన పిల్లలతో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్లు మోసం చేసి మల్లేశ్వరిని బెదిరించి సౌదీకి పంపి 4 సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు ఆచూకీ లేదు. పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. దయవుంచి మా అమ్మను మాకు చూపించండి అంటూ ఇద్దరు కుమారులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయంపై కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్యను పిలిపించి మాట్లాడగా అతను ఒకనెల లోపల వారి భార్యను తీసుకొని వస్తామని పోలీసులకు చెప్పడంతో సమయం ఇచ్చామన్నారు.

రామాపుర క్షేత్రంలో కనుల పండువగా కోటి మహా దీపోత్సవం

కమలాపురం, నవంబరు 9, ప్రభాతవార్త:

ఈ భూమిలో ఎక్కడా లేని విధంగా అత్యంత పురాతన దేవతా విగ్రహ మూర్తుల శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన దేవాలయంలో కోటి మహా దీపోత్సవం అద్భుతంగా నిర్వహించారు. ప్రతి రోజు ఒకే వెదినపై నిత్య కల్యాణం జరిగే శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో కార్తీక మాస కృత్తికా నక్షత్ర వుభ యుక్త రోజైన బుధవారం సాయంత్రం కోటి మహా దీపోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూలమాలల అలంకరణతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచి విశేష సంఖ్యలో భక్తులు పూజలు ఎనిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ చేతుల మీదుగా కోటి మహాదీపోత్సవం నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆలయ అర్చకులు జగదీష్మర్మ, ప్రదీప్‌శర్మ నిర్వాహకులు శధివరామశర్మ, లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కోటి దీపోత్సవానికి విచ్చేసిన భక్తాదులు అందరికీ ఆలయ సేవకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవా కార్యక్రమం నిర్వహించారు.

మాయమాటలతో గల్ఫ్ పంపిన ముగ్గురు ఏజెంట్లపై చీటింగ్ కేసు నమోదు

కడప క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:

కమలాపురం మండలం పెద్దచెప్పలికి చెందిన మల్లేశ్వరి అనే మహిళను గల్ఫ్‌లో మంచి ఉద్యోగం ఉందని నమ్మించి గల్ఫ్‌కు పంపించిన ముగ్గురు ఏజెంట్ల పై 420 కేసు నమోదు చేసినట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. తన కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపుత్త సుబ్బరాయుడు భార్య మల్లేశ్వరిని 45 నెలల క్రితం పెద్దచెప్పలికి చెందిన ఈశ్వరయ్య ప్రొద్దుటూరుకు చెందిన సాదిక్ అలీ అతని సోదరుడు బాంబేలో ఉన్న మౌలాలిలు కలిసి మల్లేశ్వరికి మాయమాటలు చెప్పి సౌదీలో మంచి ఉద్యోగం కల్పిస్తానని దీంతో నీ భర్త ఉద్యోగం సరిగా లేదు కాబట్టి మంచి జీతం వస్తే ఆ డబ్బు మీ కుటుంబానికి పంపి మీ భర్త ఆరోగ్యం కూడా చూపించుకోవచ్చని ఆమెను సౌదీకి పంపించారన్నారు. అప్పటి నుంచి ఆమె ఫోన్ కూడా చేయకపోవడంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

రక్తదాతల విలువ వెలకట్టలేనిది

వేణుగోపాల్ స్ఫూర్తి అందరికి ఆదర్శం : కేంద్రమంత్రి నారాయణస్వామి

చిట్వేలి, నవంబరు 9 ప్రభాతవార్త

రక్తదాతల విలువ వెలకట్టలేనిదని వారు పలువురికి ఆదర్శనీయులని కేంద్ర సామాజిక సాధికారిక సహాయ మంత్రివర్యులు నారాయణస్వామి పేర్కొన్నారు. రాజంపేట బిజెపి ఫీడ్‌బ్యాక్ కమిటీ సభ్యులు సాయిలోకేష్ సౌజన్యంతో చిట్వేలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో కేంద్ర మంత్రివర్యులు నారాయణ స్వామి 'మెగా రక్తదాన' శిబిరాన్ని ప్రారంభించారు. తాను మాట్లాడుతూ ఒక వ్యక్తి వందసార్లు రక్తదానం చేయడం సాధారణ విషయం కాదని, రక్తదానం చేస్తే అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్న వారి అపోహలను తుడిచి పెట్టేందుకు ఇది ఒక చక్కటి ఉదాహరణ అని అన్నారు. వేణుగోపాల్‌ను మంత్రి అభినందించి మెమెంటోను అందించారు. రక్తదాతలను పలుకరించారు. ఉన్నత పాఠశాల పిల్లలతో వారి విద్యా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్ మాట్లాడుతూ దొడ్లవాగు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు 187 సార్లు, వేణుగోపాల్ 100 సార్లు మొత్తం 287 మార్లు ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు రక్తాన్ని ఇవ్వడం అట్టి కీర్తి ఆ కుటుంబానికి రావడం హర్షణీయమన్నారు. పురుషులు, యువతతో పాటు మహిళలు రక్తాన్ని ఇచ్చేందుకు పోటీ పడడడం గొప్ప విషయమని మరోమారు 'రక్త దాతల నిలయం చిట్వేలి అని' మీరు రుజువు చేశారన్నారు. కడప, నెల్లూరు రెడ్‌క్రాస్ వారు సంయుక్తంగా సేకరించిన ఈ రక్తదాన శిబిరంలో 40 మంది మహిళలు, 140 మంది పురుషులు మొత్తం 180 మంది రక్తదాతలుగా నిలిచారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకటరమణ, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు సుబ్బరాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎవి సుబ్బా రెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు సుభద్రమ్మ, వైసిపి నాయకులు చక్రపాణిరెడ్డి, ఎంవి చిన్నారాయల్, ఎంపిపి అధ్యక్ష, ఉపాధ్యక్షులు చంద్ర, సుబ్రమణ్యంరెడ్డి, మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, డాక్టర్ శివప్రసాద్‌గౌడ్,కృష్ణమూర్తి, ఎస్‌సిసి అధికా రి రాజశేఖర్, మానవత సభ్యులు సురేంద్రరెడ్డి, మునిరావు, సిహెచ్‌ఎస్ సభ్యులు ఇంతియాజ్, నాగేశ్వరరావు,

ఎస్ఆర్ఐటీలో సెమినార్ మరియు గెస్ట్ లెక్చర్

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ బ్రాంచ్‌కు చెందిన ఫోర్త్ బీటెక్ విద్యా ర్థులకు అడ్వైసర్ టు గవర్నమెంట్ ఆఫ్ కర్నాటక ఫర్ ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఛైర్మన్ ఫర్ ట్రాఫిక్ ఇంజినీర్స్ అండ్ సేఫ్టీ ట్రైనర్స్ ప్రొపె. సర్ ఎం.ఎన్.శ్రీహరితో గెస్ట్ లెక్చర్ ఆన్ రీసెంట్ ఇన్నోవేషన్ ఇన్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ అంశంపైన గెస్ట్ లెక్చర్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తు త తరుణంలో సివిల్ ఇంజినీరింగ్ అవకాశాలు తగ్గుతున్నాయని ఈ రంగంలో ఉద్యోగాలు దక్కించుకోవడానికి తగిన స్కిల్స్ వివరించారు. ఇందులో భాగంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఇన్ ట్రాఫిక్ గురించి తెలుపుతూ ఎలక్ట్రానిక్ టోల్ మేనేజ్ మెంట్ ఉపయోగించి భవిష్యత్తులో టోల్ గేట్ల దగ్గర వేచి ఉండే సమయాన్ని తగ్గించవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, సివిల్ హెచ్‌ఓడీ సురేష్‌బాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

కాటేసిన కరెంటు బలైన నాలుగు బర్రెలు

కడప, నవంబర్ ప్రభాతవార్త

ప్రతినిధి :

కరెంటు నోరులేని మూగ జీవులను కాటేసింది. నాలుగు బర్రెలు మృతి చెందాయి. మంగళవారం రాత్రి పొలాలకు తీసిన 11 కె.వి. కరెంటు తీగ తెగిపడిపోయింది. న